## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 44 గురువారం, సెప్టెంబరు 12, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


# కోచింగ్ కేంద్రాలపై నియంత్రణ

## వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం



- ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల కట్టడి
- రెండేళ్లలో ఉన్నత విద్య ప్రమాణాల్లో మార్పు
- ఇంజనీరింగ్ కాలేజీలుగా 9 పాలిటెక్నిక్‌లు
- విద్యారంగ సంస్కరణలపై ఉపసంఘం సమీక్ష

హైదరాబాద్: ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ, వాటి నిర్వహణ తీరును కట్టడి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం అభిప్రాయపడింది. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు పడిపోవడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం %2020 అమలు వల్ల జరిగే ప్రయోజనాలు, సవాళ్లను సమగ్రంగా విశ్లేషించాలని సూచించింది. ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంపు దిశగా సరికొత్త మార్గాన్వేషణ చేయాల్సిన అవసరాన్ని విద్యాశాఖ ముందుంచింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధ్యక్షతన మంత్రివర్గ

2లో



## ఏలేరు'ను ముంచింది

# జగనే

## ఆధునికీకరణకు నాడే శ్రీకారం చుట్టా... జగన్ వచ్చి ఆ పనులు ఆపేశారు

- గత ఐదేళ్లలో పూర్తిచేస్తే వరద వచ్చేది కాదు
- బుడమేరుకు గండి పడేలా చేశారు
- బ్యారేజీ డ్యామేజీతో వేలమందిని చంపాలని చూశారు
- నేనే గనుక రాజకీయాలను పక్కనపెడితే
- అందరి తాటా తీసేవాడిని: చంద్రబాబు

2లో

జగన్ ఓ పనికిమాలిన వ్యక్తి అని సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. "ఏలేరు ఆధునికీకరణకు గతంలో నేను శ్రీకారం చుట్టా. జగన్ వచ్చి పనులు ఆపేశారు. అప్పట్లో పనులు పూర్తి చేస్తే ఇప్పుడు ఇన్ని ఇబ్బందులు వచ్చేవి కావు" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తాను రాజకీయాలను పక్కనపెడితే అందరి తాట తీసేవాడినని ఆగ్రహించారు. వరద ప్రభావిత కాకినాడ, ఏలూరు జిల్లాల పర్యటన సందర్భంగా



## కాంగ్రెస్ ప్రచారానికి వాల్మీకి స్కామ్ డబ్బు

### నిధులను దారిమళ్లించిన నేతలను శిక్షించాలి: కేటీఆర్

హైదరాబాద్: కర్ణాటకలో గిరిజన సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన సొమ్మును కాంగ్రెస్

2లో



### 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా

# రికార్డు స్థాయిలో కృష్ణమ్మ వరద

- ఇప్పటివరకు శ్రీశైలం జలాశయానికి 1,139 టీఎంసీల వరదనీరు
- రెండు నెలల్లో 858 టీఎంసీల నీరు గేట్ల ద్వారా కిందకు విడుదల
- పదిరోజుల్లోనే డెడ్‌స్టోరేజీ నుంచి పూర్తినిల్వ సామర్థ్యానికి చేరుకున్న వైనం
- ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన అధికారులు



నాగర్‌కర్నూల్: ఈసారి వానాకాలం సీజన్‌లో కృష్ణానదిలో రికార్డుస్థాయిలో వరద పోటెత్తింది. గడిచిన 50 రోజులుగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువన తుంగభద్ర, కృష్ణానదిలో పెరిగిన నీటి ప్రవాహంతో కేవ లం పదిరోజుల్లోనే శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండింది. ఈ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో ఇప్పటివరకు 1,139 టీఎంసీల నీ రు శ్రీశైలం జలాశయానికి చేరింది.



# అదే జగన్.. అవే అబద్ధాలు!

- నాడు 36 రాజకీయ హత్యలని బొంకులు
- నేడు 60 మంది చనిపోయారని అబద్ధాలు
- నిరూపించాలని మంత్రులు, నేతల డిమాండ్
- నిరూపించలేక చేతులెత్తేసిన వైసీపీ అధినేత
- అబద్ధాలతో పుట్టి ఫేక్‌లో పెరిగారని నేతల ధ్వజం
- అన్నమయ్య డ్యాం వరదకు కొట్టుకుపోయినప్పుడు
- కిక్కురుమనలేదంటూ నిప్పులు చెరిగిన మంత్రులు
- క్రిమినల్ వెళ్లి మరో నేరస్థుడికి పరామర్శా అని ఎద్దేవా

అమరావతి: వై సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ గుంటూరు జైలు వద్ద చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేశ్‌ను పరామర్శించిన

2లో

# 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: డెబ్భై ఏళ్లు, ఆ పైబడిన వృద్ధుల ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆదాయంతో నిమిత్తం లేకుండా వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ ప్రధాన్‌మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎంజేఏవై) కింద రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమాకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ పలు ప్రతిపాదనలను ఆమోదించింది. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపింది.కుటుంబసభ్యులు ఏబీపీఎంజేఏవై కింద లబ్దిదారులుగా ఉన్నా 70 ఏళ్లు, ఆపై వయసు సీనియర్ సిటిజన్లకు విడిగా ఏటా రూ.5 లక్షల ఆరోగ్యబీమా కల్పించనున్నారు. వృద్ధులు ప్రైవేట్ ఆరోగ్య బీమా పాలసీలు, ఈఎస్ఐ పథకంలో ఉన్నా ఈ పథకం వర్తిస్తుంది. కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం(సీజీహెచ్ఎస్), మాజీ సైనికుల కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ (ఈసీహెచ్ఎస్), ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) పథకాల లబ్ది పొందుతున్న వాళ్లు మాత్రం వాటినో, ఏబీపీఎంజేఏవైనో ఏదో ఒకదానినే ఎంచుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో 4.5 కోట్ల కుటుంబాల్లోని వృద్ధులకు మేలు చేకూరనుంది. ఏబీపీఎంజేఏవై ప్రపంచంలోనే ప్రభుత్వరంగంలో అమలవుతోన్న అతిపెద్ద ఆరోగ్యబీమా పథకమని కేంద్రం తెలిపింది. 12.34 కోట్ల కుటుంబాల్లోని 55 కోట్ల మందికి ఈ పథకం లబ్దిచేకూరుస్తుందని కేంద్రం పేర్కొంది. వయసుతో సంబంధంలేకుండా కుటుంబంలోని అందరికీ ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథం కింద ఇప్పటికే 7.37 కోట్ల మంది ఆస్పత్రిలో వైద్యసేవలు పొందారు.

# రాహుల్ వ్యాఖ్యలకు ఉగ్రవాది పన్నూ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: 'భారత్‌లో ఓ సిక్కు టర్బన్, కడెం ధరించేందుకు, గురుద్వారాకు వెళ్లేందుకు అనుమతి ఉంటుందా అనే దానిపై పోరాటం జరుగుతున్నది' అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖలిస్థానీ ఉగ్రవాది, సిక్స్ ఫర్ జస్టిస్ సహ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ సమర్థించారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలో జరిగిన ఓ కార్యక్రమంలో సోమవారం రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన పన్నూ.. భారత్‌లో సిక్కులకు ఉన్న ముప్పుపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ధైర్యంతో, మార్గదర్శకంగా చేసినట్టు ఉన్నాయని పేర్కొన్నారు. భారత్‌లో 1947 నుంచి సిక్కులు ఎదుర్కొంటున్న వాస్తవిక పరిస్థితులను చాటేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని, తమ ఖలిస్థాన్ ఏర్పాటు డిమాండ్‌ను సమర్థిస్తున్నాయని పేర్కొన్నారు. కాగా, రాహుల్ వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసం వద్ద సిక్కులు ఆందోళనకు దిగారు.అమెరికా పర్యటనలో భాగంగా అక్కడి హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటీవ్స్ సభ్యురాలు ఇల్హాన్ ఒమర్‌తో రాహుల్ గాంధీ సమావేశం కావడం దుమారం రేపుతున్నది. తరచూ భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తూ, అమెరికా చట్టసభలో భారత్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు ప్రవేశపెట్టే ఇల్హాన్‌తో రాహుల్ సమావేశం కావడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది.

# 60 రోడ్లు.. 1,712 కిలోమీటర్లు!

(మొదటి పేజీ తరువాయి)

32 రేడియల్ రోడ్లను, మూడో దశలో 28 లింక్ రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రేడియల్ రోడ్లు 200 అడుగుల వెడల్పుతో ఉంటాయి. ప్రధాన రేడియల్ రోడ్ వంద అడుగులు కాగా.. భవిష్యత్తు అవసరాల కోసం దానికి ఇరువైపులా 50 అడుగుల చొప్పున బఫర్‌గా ఉంచుతారు. లీ అసోసియేట్స్‌కు 10 రేడియల్ రోడ్లు ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ రూపకల్పన, సాంకేతిక సేవల బాధ్యతలను కెనడాకు చెందిన లీ అసోసియేట్స్ సౌత్ ఏషియా సంస్థకు అప్పగించింది. ఉత్తర భాగంలో ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌ను కలిపేందుకు 10 రేడియల్ రోడ్ల నిర్మాణ పనులను ఈ సంస్థకు అప్పగించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే ఈ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఆర్డీసీ, ఓఆర్ఆర్ రోడ్ల నిర్మాణం, మాస్టర్ ప్లాన్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసింది. %మూడు దశల్లో రేడియల్ రోడ్ల స్వరూపమిదీ: 5 రేడియల్ రోడ్లు ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్‌రోడ్డుకు అనుసంధానమై ఉంటాయి. మిగతా 11 రేడియల్ రోడ్లలో 9 జాతీయ రహదారులు, 2 రాష్ట్ర రహదారులను కలుపుతూ ట్రిపుల్ ఆర్, ఓఆర్ఆర్ గుండా సాగుతాయి. ' ఓఆర్ఆర్‌తో అనుసంధానమయ్యే రోడ్లలో.. యాద్గార్‌పల్లి నుంచి ఇటిక్యాల వరకు, కీసర నుంచి దత్తాయిపల్లి, నాగులపల్లి నుంచి మందాపూర్, నార్సింగి నుంచి చీమలదరి, రాజేంద్రనగర్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబరు%-%17 నుంచి కంకాల్ వరకు నిర్మించనున్నారు.

# కాంగ్రెస్ ప్రచారానికి వాల్మీకి స్కామ్ డబ్బు

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం వాడుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. వాల్మీకి స్కామ్‌గా చెప్తున్న ఈ కుంభకోణంలో నిధులను దారి మళ్లించి వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలని బుధవారం 'ఎక్స్'వేదికగా ఆయన డిమాండ్ చేశారు. 'వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి బి.నాగేంద్రను కీలక సూత్రధారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జ్‌షీట్‌లో నిర్ధారించింది. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన రూ.187 కోట్లు కాంగ్రెస్ మంత్రి చేతుల మీదుగా దారి మళ్లాయి. ఆ సొమ్మును తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇటీవలి లోక్‌సభ ఎన్నికల కోసం ఉపయోగించింది. ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉపయోగించిన రూ.20 కోట్ల నగదు కాంగ్రెస్ కీలక నాయకుడి అనుచరుడిదే అని తేలింది. ఈ స్కామ్‌లో హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ సత్యనారాయణ వర్మ ప్రధాన నిందితుడు.తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక కాంగ్రెస్ నేతలకు సత్యనారాయణ వర్మ అత్యంత సన్నిహితుడు. ఇతనికి సంబంధించిన వ్యాపారంలోనూ ఇక్కడి కాంగ్రెస్ నేతలు భాగస్వాములుగా ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయి. అవినీతిని పెంచి పోషించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాంగ్రెస్ అసలు సిసలు నైజం. దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్‌లో నిజాలు నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. లోతుగా విచారణ జరి పితే తెలంగాణ కాంగ్రెస్‌లోని పెద్ద నాయకుల పేర్లు బయటకు వస్తాయని అన్నారు.

# రికార్డు స్థాయిలో కృష్ణమ్మ వరద

(మొదటి పేజీ తరువాయి)

శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేయడంతో గత 50 రోజుల్లో 558 టీఎంసీల నీరు దిగువనున్న నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. గత రెండేళ్లలో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి కూడా చేరుకోలేదు. ఈ సారి కృష్ణానదిలో భారీ స్థాయిలో వచ్చి న వరదలకు జూలై చివరకల్లా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యానికి చేరుకుంది. కృష్ణమ్మ పరవళ్లతో ఈసారి కేవలం పదిరోజుల వ్యవధిలోనే శ్రీశైలం ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీ నుంచి ప్రాజెక్టు స్పిల్‌వే ద్వారా నీటిని విడుదల చేసే వరకు చేరింది. జూలై నెల ప్రారంభంలో నీరు లేక వెలవెలబోయిన ప్రాజెక్టు చివరికల్లా నిండుకుండలా మారింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలకు జూలై 20 నాటికి కేవలం 35.629 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గరిష్ట నీటిమట్టం 885 అడుగులకు జలాశయంలో నీటినిల్వ 812.30 అడుగులకు మాత్రమే పరిమితమైంది. అయితే తుంగభద్ర నదితో పాటు కృష్ణానదికి ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం పెరగడంతో అనూహ్యంగా పదిరోజుల వ్యవధిలోనే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. తొమ్మిది రోజుల్లోనే 179 టీఎంసీల నీరు ప్రాజెక్టులో వచ్చి చేరింది. దీంతో జూలై 30న అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేశారు. ఆగస్టు, సెప్టెంబర్‌లోనూ నిత్యం 1.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటి ప్రవాహం కొనసాగడంతో ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా నీటిని కిందకు వదిలారు. ఆగస్టు నెలలో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో



సుమారు 20 రోజుల పాటు ప్రాజెక్టు పదిగేట్లను ఎత్తి నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు.

శ్రీశైలం ఎడమ గట్టున ఉన్న తెలంగాణ భూగర్భ జలవిద్యుత్ కేంద్రానికి నిత్యం 37 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా రోజుకు 17 నుంచి 18 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నుంచి భూగర్భ జలవిద్యుత్ కేంద్రానికి మొత్తం 152.74 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ఈ కేంద్రంలో మొత్తం ఆరు యూనిట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం 900 మెగావాట్లు కాగా, ప్రస్తుతం ఐదు యూనిట్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. గత జూలై 16 నుంచి భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించగా, నిత్యం 35 వేల క్యూసెక్కులకు పైగా నీటితో గరిష్ట స్థాయిలో విద్యుదుత్పత్తిని కొనసాగిస్తున్నారు.

# కోచింగ్ కేంద్రాలపై నియంత్రణ



ఉప సంఘం విద్యారంగంలో సంస్కరణలపై బుధవారం సమగ్రంగా చర్చించింది. సబ్ కమిటీ సభ్యురాలు మంత్రి సీతక్క ఈ సమీక్షలో పాల్గొన్నారు.

**కోచింగ్ కేంద్రాలపై నియంత్రణ**

పలు రకాల పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే కోచింగ్ కేంద్రాలపై నియంత్రణ అవసరమని, అభ్యర్థుల భద్రత, ఫీజుల నియంత్రణపై దృష్టి పెట్టాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను కోరారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను రాష్ట్రంలో కూడా అమలు చేస్తామన్నారు. ప్రైవేటు స్కూళ్లు, ఇంటర్మీడియట్ కళాశాల ఫీజుల నిర్ధారణపై నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచితే, పేదలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లరని, ఈ దిశగా ఎక్కడ లోపం ఉందో అన్వేషించాలని మంత్రి అధికారులకు సూచించారు. మానవ వనరులు వృథా అవ్వకుండా అప్పర్ ప్రైమరీ, హైస్కూళ్లను విలీనం చేసే అంశంపై అధ్యయనం చేయాలని విద్యాశాఖకు మంత్రి వర్గ ఉప సంఘం సూచించింది.

**ప్రమాణాలు తగ్గడంపై ఆందోళన**

రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రమాణాలు తగ్గడంపై ఉప సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యా ప్రమాణా ల్లో రాష్ట్రం 34వ స్థానంలో ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. డిగ్రీ కళాశాలల్లో బీఏ కోర్సుల పాఠ్య ప్రణాళికలో మార్పులు చేసి విద్యార్థులను ఉద్యోగాలకు సంసిద్ధం చేసేలా శిక్షణ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలోని 9 పాలిటెక్నిక్ కాలేజీలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసే పనులను వేగవంతం చేయాలని చెప్పారు.

మాసబ్‌ట్యాంక్, రామంతాపూర్, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ, కొత్తగూడెం, సికింద్రాబాద్, కులీకుతుబ్ షా పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కాలేజీలను ప్రారంభిస్తామని శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎలాంటి శిక్షలు ఉంటాయనే అంశాలను 5, 6 తరగతుల పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా చేర్చాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు ఎందుకు వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.



# ఏలేరు'ను ముంచింది

(మొదటి పేజీ తరువాయి)

గత ఐదేళ్లలో జగన్ వ్యవహరించిన తీరును గర్హించారు. "ఇటీవల ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు వైసీపీకి రెండే రెండు సీట్లు వచ్చాయి. జగన్ వద్దని జనం ఛీకొట్టారు. జగన్ దిగిపోయి నా ఆయన చేసిన పాపాలు వెంటాడుతున్నా యి" అని తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి మూడు పడవలు పంపి బ్యారేజీని డ్యామేజీ చేయడానికి జగన్ ప్రయత్నించారని మండిపడ్డారు. "గతంలో బాబాయిని చంపి ఏవిధంగా ఆ నెపం టీడీపీపై జగన్ నెట్టారో, ఇప్పుడు బ్యారేజీని దెబ్బతీసి జనాలను చంపేసి ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేశారు. బ్యారేజీ నుంచి 11. 40 లక్షల క్యూసెక్కు ల నీటిని దిగువకు విడుదల చేస్తున్న సమయం లో ఏకంగా ఐదు టన్నులు బరువు ఉండే 3 బోటులను ఒకదానికి ఒకటి తాడు కట్టి వదిలా రు. దానివల్ల ఒకవేళ బ్యారేజీ దెబ్బతిని ఉంటే లంక గ్రామాల ప్రజల పరిస్థితి ఏమై ఉండేది? ఒక నేరస్థుడితో రాజకీయాలు చేయడం తప్పడం లేదు. ప్రజాహితం కోసం ఉద్యమం తప్పడం లేదు.మమ్మల్ని గెలిపించిన ప్రజలను నాశనం చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇలాంటి పార్టీ(వైసీపీని ఉద్దేశించి) దేశంలో ఎక్కడా ఉండ దు. బుడమేరకు కూడా గండి కొట్టారు" అని చంద్రబాబు అన్నారు.

# అదే జగన్.. అవే అబద్ధాలు!

(మొదటి పేజీ తరువాయి)

జగన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపైన, సీఎం చంద్రబాబుపైనా విమర్శలు చేశారు. అయితే, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే ఢిల్లీ వెళ్లిన జగన్ అక్కడ మాట్లాడు తూ.. రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన వారిని వేటాడుతున్నారని, ఈ కొద్ది రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వ పక్షం స్పందించింది. జగన్ నిజాయితీపరుడైతే ఆయన చెబుతున్న 36 మంది పేర్లు, చిరునామాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. అయినప్పటికీ జగన్ స్పందించలేదు. సరిగ్గా అదే పద్ధతిలో బుధవారం కూడా మాట్లాడారు. విజయవాడ వరదల్లో 60 మంది మరణించారని, దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కూడా ప్రభుత్వ పక్షం సూటి ప్రశ్నలు సంధించింది. జగన్ చెప్పింది నిజమే అయితే ఆ 60 మంది పేర్లు ఇవ్వాలని డిమాండ్ చేసింది. జగన్ అబద్ధంతో జన్మించాడని, ఫేక్‌తో పెరిగాడని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ధ్వజమెత్తారు. 'జనం కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకోకుండా జైలు కు వెళ్లి ఒక క్రిమినల్‌ను పరామర్శించారు విజయవాడలో 6 లక్షల మంది ప్రజలు వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణం' అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కడప లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే కిక్కురుమనలేదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దుయ్యబట్టారు. 'పింఛా నదికి వరదలు వస్తున్నట్టు తెలిసినా అన్నమయ్య డ్యాం గేట్లు ఎత్తలేదు. ఇసుక తవ్వుతున్న తమ పార్టీ మాఫియాకు ఇబ్బందని గేట్లు తెరవనీయకుండా ఆపారు. డ్యాం కొట్టుకుపోవడంతో 7 ఊళ్లు సర్వనాశనం అయ్యాయి. 38 మంది మరణించారు. జనం ఇంకా గుడారాల్లోనే ఉంటున్నారు' అన్నారు. నేరస్తుడు జగన్‌కు ప్రజల కష్టాలు పట్టించుకునే తీరికలేదు కానీ, జైలు లో ఉన్న నేరస్తులను మాత్రం పరామర్శించే తీరిక ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుడమేరు విస్తరణకు టీడీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి 70 శాతం పనులు పూర్తిచేసిందని, ఆ తరువాత తట్ట మట్టి కూడా వేయని జగన్ ఏముఖం పెట్టుకుని మాట్లాడతారని విమర్శించారు. ఏ కుట్రా లేకపోతే గుంటూరు జిల్లా వైపు ఉన్న బోట్లు ప్రకాశం బ్యారేజీకి ఎందుకు వచ్చాయని నిలదీశారు. జగన్ రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడిందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### బిహుజురాబాద్ రజక సంఘం నాయకులు హర్షం.

### బికోటి ఉమెన్స్ కాలేజీ కి చాకలి ఐలమ్మ పేరు చరిత్రత్మకం.

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 11)

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నీ పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ కోటి లోని మహిళా యూనివర్సిటీ కి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని,చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన రజకులు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, నాగవెల్లి రాజు, సుంకరి రాజేందర్, సుంకరి రాజమౌళి, కొలిపాక రవి కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమర్జనం భక్తి,శ్రద్ధతో నిర్వహించాలి.

### - కొత్తపల్లి రఘు



చౌడాపూర్ సెప్టెంబర్ 11(జనసముద్రం న్యూస్):

చౌడాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో నవరాత్రి ఉత్సవాల సందర్బంగా ప్రతిష్టించిన గణపతి విగ్రహాలు పెట్టేటప్పుడు చూపించే శ్రద్ధ నిమజ్జనం చేసేప్పుడు చూపరు ఎందుకని కొత్తపల్లి రఘు అన్నారు.5వ రోజు నుండి నిమర్జనం చేసే వారు గణపతి విగ్రహాలను విసిరేయడం, తొక్కటం, సుత్తులు, గడ్డపారలు వంటివి ఉపయోగించి విరిచే యడం, నీళ్లు లేని చోట పడేయడం వంటివి చేస్తుంటారు...నిమర్జనం చేసే ప్రక్రియ కూడా పూర్తిగా తెలుసుకొని,భక్తి,శ్రద్ధతో చేయాలి..విగ్రహం పూర్తిగా నీట మునిగేటట్లు చూడాలి.అన్ని రోజులు నిష్టనియమాలతోని పూజలు చేసి మనం నిమర్జనం చేసే పద్ధతి ఇదేనా అని రఘు విమర్శించారు.

## సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ల రికవరీ

### - ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి

### - భీమారం ఎస్సై బి రాములు



జనసముద్రం న్యూస్ భీమారం: సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి సి ఈ ఐ ఆర్ పోర్టల్ యాప్ ద్వారా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నట్లుగా భీమారం ఎస్సై బి రాములు వెల్లడించారు బుధవారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు రద్దీ ప్రదే శాలలో తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మీ సేవ ద్వారా అప్లై చేసుకుని పోలీసులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ కె చంద్రమోహన్ హెడ్ కానిస్టేబుల్ బత్తుల పున్నం పాల్గొన్నారు







## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం చేసిన కొత్త కళ్యాణ్ కుమార్

జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 11వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శంకర్ గౌడ్ అనే ఉపాధ్యాయుడుకి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడంతో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ నేడు వెల్టూరు గ్రామ పాఠశాలలో ఆయనకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల (మస్తిష్కం) మొదడు లో అక్షరం అనే విత్తనం నాటి ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని. అలాంటి శంకర్ గౌడ్ సార్ కు రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుడు అవార్డు పొందడం గర్వకారణం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాములు, మరియు ఎంపీడీఓ, %వీూా% కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుబాయిలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

(జన సముద్రం )మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11



దేశం గాని దేశం పరాయి ఎడారి దేశంలో కూడా మతాలకు అతీతంగా, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తు వైభవోపేతంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి -టి జి డబ్ల్యు, డబ్ల్యు సి, కార్మికులు వినాయక ఉత్సవాలను గత సంవత్సరల లాగే నిర్వహించి .వినాయడుకి ఐదు రోజలపాటు పూజలు చేసి బుధవారం నాడు నిమజ్జనం చేయండం జరుగుతుందని అని వ్యవస్థాపక అధ్యక్షులు “కల్లెడ భూమయ్య” అన్నారు రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినా ఇప్పటికీ గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీ నిలబెట్టు కోపోతున్నాయి అని, మరియు ఏప్రిల్ 16, 2024 హైదరాబాద్ లో దక్కన్ హొటల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదా లో శ్రీ రేవంత్ రెడ్డి గారు మా గల్ఫ్ సంఘాల సమావేశంలో ఈ సెప్టెంబర్ 17 తేదీలోపు “గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్” ఎ ర్పాటుకు ఇచ్చిన మాటకు సానుకూలంగా ఉండేలా మరియు గల్ఫ్ లో చనిపోయిన గల్ఫ్ కార్మికులకు వేములవాడ నియోజకవర్గంలో ఇద్దరి కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం ఇచ్చిన విధంగా మిగతా కార్మిక కుటుంబాలకు ఇచ్చేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మనసు మారకుండా నెరవేర్చేలా అలాగే గల్ఫ్ కార్మికులు ప్రజలందరూ బాగుండాలని ఆ విఘ్నేశ్వరుని కోరు కోవడం జరిగింది అని అన్నారు. ఇస్లామిక్ దేశంలో కూడా హిందూ పండుగలకు ఇక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండటం చాలా సంతోషమని యూఏఈ దుబాయ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు దుబాయ్ నుండి శరవాణి ద్వారా తెలిపారు. ఈ పూజా కార్యక్రమలలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి- %ు+ౌౌజ% అధ్యక్షులు కల్లెడ భూమయ్య, దుబాయ్ శాఖ అధ్యక్షులు మహ్మద్ అలీమ్ ,కడం మండల ఇంచార్జ్ ధర్మాజీ సత్తన్న,బార్ దుబాయ్ కోఆర్డినేటర్ కునారపు రమేష్, కుక్కల రాంరెడ్డి సంగేపు గంగారం, నంబయ్య, సురేష్, నాని, విశాల్ రావు, రామన్న, వెంకటేష్, రాకేష్, వినోద్, దినా వివిధ భక్తులు కార్మికులు పాల్గొన్నారు.

## డిజిపి జితేందర్ ను కలిసిన ప్రజాకవి ఆధ్యాత్మిక గురువు సత్యంగౌడ్.



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్11 పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రజాకవి రచయిత సాహితివేత్త తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ నాగుల సత్యం గౌడ్, హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో ఇటీవల నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా డిజిపి డాక్టర్ జితేందర్ ని సోమవారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, బొకేను అందజేసి, పట్టు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలుపుతూ.. ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా ప్రజాకవి ఆధ్యాత్మిక గురువు సత్యంగౌడ్ మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరూ చట్టపరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలనే ఉద్దేశంతో ఫ్రెండ్లీపోలీస్ నిర్వహించిన తీరులో పోలీస్ శాఖ అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటు విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ప్రతి పౌరుడు దేశ రక్షణలో, సమాజ సేవలో తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సత్యం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మనపల్లి సుబ్రహ్మణ్యం రిటైర్డ్ ఐఏఎస్, మరియు జై జవాన్ జై కిసాన్, భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏ బి సి డి ఆర్గనైజేషన్ పలు విలువలు పెంపొందించే సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు ఖదరి వెంకటరమణారావు గారు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభు



(జనసముద్రం న్యూస్ జమ్మికుంట సెప్టెంబర్ 11) గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్నటువంటి నివేషణ స్థలాలు ఇప్పించడం కోసం సుదీర్ఘ పోరాటంలో చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో ఉన్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు ఇస్తామని ప్రకటన చేసి ఒప్పించిన ఐజేయు నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సమర్థవంతమైన ఐజేయు సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి కి ప్రెస్ అకాడమీ చైర్మన్ ప్రకటించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులందరూ నిజాన్ని నిర్భయంగా వార్తలను రాస్తూ ఎలాంటి జీతభత్యాలు లేక ఎంతో కష్టాలను ఓర్చుకొని పేదరికంలో ప్రతి వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు, హెల్త్ కార్డ్స్ విధినిర్వహణలో రకరకాలుగా మరణించిన జర్నలిస్టులందరికీ సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని అందేటట్లు చేసిన సమర్థవంతమైన నాయకుడు అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అని అభివర్ణించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రంలో జర్నలిస్టులందరినీ ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలే కాకుండా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద అనేక ధర్నాలు రాస్తారోకో చేసి కేంద్రం మెడల్ వంచి తెలంగాణ ప్రకటించే వరకు సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత శ్రీనివాస్ రెడ్డి ది అని కొనియాడారు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హయాంలో జర్నలిస్టుల సమస్యలన్నీ తీరుతాయని తెలిపారు.



## దెబ్బతిన్న రోడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి,సెప్టెంబర్,12(జనసముద్రం న్యూస్)

కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఎల్లికల్ ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సూచించారు,ఆయన వెంట మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కమిషనర్ షేక్ మొహమ్మద్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,సీఐ, ఎస్ ఐ,కౌన్సిలర్ లు రామ్ రెడ్డి,ఎజస్, గోరటి శ్రీనివాసులు, బాలు, హన్మనాయక్,నాయకులు సంతు యాదవ్, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.



## అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎఫ్ ఆర్ వో

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

అటవీ అమరవీరుల త్యాగాలు స్మరించుకుందామని జన్నారం అటవీ రేంజ్ ఎఫ్ఆర్ఓ సుష్మారావు అన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై అటవీ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ విధులలో చాలామంది అమరులయ్యారని, వారి త్యాగాలను మరువలేనివని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు అటవీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభంను కలిసిన నోముల మమత

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నోముల మమత బస్వారెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా సీఎం సహాయనిధి,పలు గ్రామాలలో అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జగత్ పల్లి మాజీ ఉపసర్పంచ్ ఉడతల శ్రీహరి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల వెంకటేష్ గౌడ్,జంగం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### - హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



ఉప్పల్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11:-

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ పరిధి మధుర నగర్ లోని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కార్తీక్ యాదవ్ ఏర్పాటు చేసినటువంటి గణనాధుని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆ సిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్తా, మట్ట అరవింద్ గౌడ్, శ్రీనివాస్, స్థానికులు రాములుయాదవ్, జ్యోతి, మీనా తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ మాలోత్ ఆలా మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ మాలోత్ ఆలా మరణం విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న విచారణ వ్యక్తం చేశారు. కొరవి మండలం రాజోలు గ్రామం కి చెందిన గ్రామానికి చెందిన కామ్రేడ్ ఆలా గత 45 సంవత్సరాలుగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ లో చురుకైన కార్యకర్తగా నాయకునిగా ఉద్యమంలో కొనసాగుతున్నాడు గత సంవత్సర కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈరోజు అర్ధరాత్రి సుమారుగా 11 గంటల ప్రాంతంలో తన స్వగ్రామంలో రాజోలు శివారు బాలు తండాలో తుది శ్వాస విడిచారు తనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. తన చిన్ననాటి నుండి విప్లవోద్యమాలకు ఆకర్షితులై నాటినుండి నేటి వరకు విప్లవ పార్టీలో అంచలంచెలుగా జిల్లా నాయకుడిగా కొనసాగుతూ తన పాత్రను పోషించాడు. రాజోలు బలపాల గ్రామాలకు ఒక పెద్ద తరహాగా ఉన్న కామ్రేడ్ ఆలా మృతి మా పార్టీకి ప్రధానంగా ప్రజా ఉద్యమానికి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆశయ సాధనకై ముందుకు సాగు దామని ఒత్తు కుందాం కంటతడి ఎత్తు కుందాం ఎర్రజెండా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా కామ్రేడ్ ఆలా భౌతిక కాయం పై సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జెండాను ,ఎర్ర గుడ్డను కప్పి నివాళు లర్పించడం తో పాటు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర కోశాధికారి



కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి సక్రు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గ) నాయకులు కామ్రేడ్ అశోక్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య గ్రామ కార్యకర్తలు కోబాల్ జామ్లా గండు కృష్ణ మంగీలాల్ వీరన్న శంకర్ రామ్మూర్తి వీరభద్రం యాకయ్య భిక్షం పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు టైలు మరియు బెల్టు పంపిణీ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మహబూబాద్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి విద్యార్థులకు తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్ చేతులమీదుగా టై బెల్టులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ భద్రు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. పూల్ చంద్, ఈదులపూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు టై,బెల్టులు, పలకలు, ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు లాంటి ఉపయోగకరమైన వస్తువులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు ఈ విధంగా చేయూతనివ్వడం ద్వారా పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇలాంటి దాతలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మరికొంతమంది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు సహకారం అందించ దానికి ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు, టై, బెల్టులు అందివ్వడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి ఉన్నతక స్థాయికి చేరుకోవాలని



ఆకాంక్షించారు. బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,పలకలు, ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సోసైటీ సభ్యులుమేకల కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పి మౌనిక, మాడ శెట్టి సూర్య ప్రకాష్, జి పవన్ రాజ్, వి శ్రీదేవి,బి కృష్ణమూర్తి బొడ్డుపల్లి శంకర్, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్, సుందర్ శివ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 2 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు సహాయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్ జిల్లా లో రైతు స్వరాజ్య వేదిక (ఆర్ ఎస్ వి ), అసోసియేషన్ ఫర్ ఇండియా డెవలప్మెంట్ (అమెరికా సంస్థ), రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ ( ఆర్ డి ఎస్ ఎస్ ) వారి ఆర్థిక సహకారంతో మహబూబాబాద్ జిల్లా వరద బాధితులకు 2 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. నెల్లికుదురు మండలం రావిరాలలో 70 కుటుంబాలకు, మరిపెడ మండలం సీతారాం తండాలో 48 కుటుంబాలకు, బాలిన ధర్మారంలో 27 కుటుంబాలకు, బయ్యారం మండలంలో 12 కుటుంబాలకు, మహబూబాబాద్ వికలాంగుల కాలనీలో 3 కుటుంబాలకు మొత్తం 160 బాధిత కుటుంబాలకు సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం,కేజీ పప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, పావుకేజీ చింతపండు తో పాటు చద్దర్లు, బట్టలు పంపిణీ చేశారు.సీతారాం తండా పాఠశాలకు 3 వేల రూపాయల విలువైన సామాగ్రిని అందించారు. మొత్తం 16 క్వింటాళ్ళ బియ్యం,160 వంటనూనె పాకెట్లు,1.60 క్వింటాళ్ళ పప్పు,1.60క్వింటాళ్ళ ఉల్లిపాయలు, 40 కేజీల చింతపండు, 200 చద్దర్లు,150 చీరలు,100 మహిళల డ్రస్సులు కలిపి 2 లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రి పై గ్రామాలలోని బాధిత కుటుంబాలకు అందజేశారు.వరద బాధిత గ్రామాలను సందర్శించి సహాయాన్ని అందజేసిన బృందంలో. ఆర్ డి ఎస్ ఎస్ ఆర్ ఎస్ వి బాధ్యులు రణబోతు శ్రీనివాస్, రామిశెట్టి నవీన్, అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐఏఎంఎస్ ) రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, టి పి టి



ఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, రావిరాల మాజీ సర్పంచ్ బట్టు బిన్నమ్మ, బయ్యారం మాజీ ఎంపీపీ ఊకె పద్మ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం తదితరులు వున్నారు. రైతు స్వరాజ్య వేదిక ( ఆర్ ఎస్ వి), ఏఐడి (అమెరికా సంస్థ), రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ ( ఆర్ డి ఎస్ ఎస్ ) వారు ఖమ్మం జిల్లాలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇదే తరహాలో సహాయక కార్యక్రమాలు చేస్తున్నట్టుగా సంస్థ బాధ్యులు తెలియచేసారు. బట్టు చైతన్య పి వై ఎల్ జిల్లా కార్యదర్శి

## గణేష్ మండలిలలో డిజె నిర్వాహకులను జన్నారం తహసిల్దార్ ఎదుట బైండోవర్ భారీ శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది చేయకండి

## జన్నారం ఎస్సై రాజ వర్ధన్



ఖానాపూర్ నియోజకవర్గం, (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 11 జన్నారం పట్టణంతో పాటు మండలంలోని డిజె ఉపయోగించినందుకు నిర్వహకులను సుమారు 8మందిని అదుపులోకి తీసుకొన్నాట్లు స్థానిక రాజావర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జన్నారం పట్టణం తో పాటు మండలంలోని గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు డీజేలు ఉపయోగించినందుకు జన్నారం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ముందు స్థానిక ఎస్ఐ బైండోవర్ చేసి ఆ గణేష్ మండలి నిర్వాహకులను ఉంచారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద డిజె సౌండ్ బాక్సులు పెట్టి చదువుకునే విద్యార్థులకు ఇబ్బందులు కలయకుండా, వృద్ధులకు గుండెపోటు వచ్చే అవకాశం ఉందని, చుట్టుపక్కల వారిని నిద్ర లేకుండా చేయకూడదని తాసిల్దార్ తెలిపారు. ఇకముందు కూడా గణేష్ నిమార్జనంలో ఎవరు డీజె పెట్టకూడదని, ప్రభుత్వం డిజెలకు అనుమతి ఇవ్వలేదని ఎవరైనా పెడితే సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని జన్నారం ఎస్ఐ అన్నారు.



## గణేశునికి పూజలు నిర్వహించిన తీన్మార్ మల్లన్న

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:


జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని గంజిలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్. 11,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి లారీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో బుధవారం రోజున జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి టంటం లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేశ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్,మాజీ వార్డు సభ్యులు పంజాల పెంటయ్య గౌడ్,బేండే ప్రవీణ్,పంజాల సురెష్ గౌడ్,కాసుల మహెష్,రొడ్డ శ్రీనివాస్,లారీ అసోసియేషన్ సబ్యులు పాల్గోన్నారు.



## సబ్ స్టేషన్ భూసేకరణ నిర్మాణం కొరకు స్థలం పరిశీలన... సర్వేయర్ కనకరావు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి

జన సముద్రం జిల్లా ప్రతినిధి:౹

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 129 1 ఎకరం 17 గుంట లో నూతన సబ్స్టేషన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సేకరణ కొరకు అధికారులకు ఆదేశించారు. భువనగిరి ఎమ్మార్వో అంజిరెడ్డి ఆదేశాల మేరకు స్థలం పరిశీలన సర్వేయర్ కనకారావు మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి. బొబ్బిలి జగత్ ఎర్ర మహేష్, ఇస్తారి అడుగుల ఆనంద్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వోమ సంతోష్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగ వోమ సంతోష్ ని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడి బోయిన గోపికృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వోమ సంతోష్ మాట్లాడుతూ తన యొక్క నియమకానికి తోడ్ప డిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం యొక్క బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన అధికారులు :- జన్నారం



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

జన్నారం మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన పారిశుద్ధ పనులను మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపీడీవో శశికళ పర్యవేక్షించారు. బుధవారం మధ్యాహ్నాం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, పోన్కల్ గ్రామాలలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలను శుభ్రం చేయించి బురద మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించారు. పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యమని, ప్రతి ఒక్కరు ఇళ్లకార్యదర్శిలురిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## కెంచ రాజమణి కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్ జిల్లా లో కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కెంచ మొగిలి భార్య కేంచ రాజమణి ఇటీవల బైక్ పై నుండి జారిపడి మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు రాధాకృష్ణ, సూర్యకుమార్ లను పరామర్శించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి సమ్మయ్య గౌడ్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించార..ఈ పరామర్శలో వీరితోపాటు సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, చిలువేరు సాయి గౌడ్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము, గంధసిరి సోమన్న, మోడం రాజు,షేక్ జానీ, మహమ్మద్ సైదులు, చిట్టె కుమార్,కందల శ్రీకాంత్,రఫీ,సింగని వేణు తదితరులు ఉన్నారు.



## వాత్సల్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:-౦

యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారం వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే ను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాలలో గత 24 సంవత్సరాలుగా చక్కని సాంకేతిక విద్యను అందించి ఎంతోమంది గొప్ప ఇంజనీర్లను అందించామని చాలామంది అధ్యాపకులు దశాబ్దాలుగా కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని అన్నారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల ఉద్దేశించి కళాశాలలో చక్కటి సాంకేతిక సదుపాయాలు చాలా అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల సలహాలతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ప్రాంగణ నియామకాలు పొందాలని, విదేశాలలో విద్యా అవకాశాలు పొందాలని సూచించారు. వాత్సల్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దరిపల్లి అనంత రాములు గారు 2001 వ సంవత్సరంలో స్థాపించిన ఈ విద్యాసంస్థ ఎన్నో వేలాదిమంది జీవితాలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను నాలుగు సంవత్సరాలు సరైన మార్గంలో పయనిస్తూ సాంకేతిక విద్యను అభ్యసించాలని ఇందుకు అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అన్నారు. క్రమశిక్షణ తోటి విద్యను అభ్యసిస్తే ఖచ్చితంగా పై స్థాయికి ఎదుగుతారని అన్నారు. ప్రాంగణ నియామకాలకు కావలసిన నైపుణ్యాల గురించి విద్యార్థులు వారి తండ్రులకు వివరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల అడిగిన ప్రశ్నలకు ప్రిన్సిపల్ చక్కటి సమాధానం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేష్, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు, కొంక రేఖ, బత్తిని నర్మద, ముంజంపల్లి శృతి నాన్ టీచింగ్ స్టాఫ్ స్నాపిక, కావ్య కల్పన, గోపాలకృష్ణ, శంకర్, చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థుల తల్లిదండ్రులు

(జన సముద్రం )మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్11

ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పెల్లి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయుడు షఫిక్ , మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ లను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు,ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి వారి సేవలను మునుముందు కూడా ఇలాగే విద్యార్థులకు అందించాలి అని కొనియాడారు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసు మాట్లాడుతూ పేద తరగతి ప్రజలందరూ కూడా కార్పొరేట్ స్కూల్లో చదువుకోవాలి అంటే ఫీజులు చాలా భారంగా ఉన్నది గవర్నమెంట్ స్కూళ్లలో మంచి అనుభవంలో ఉన్న ఉపాధ్యాయులు ఉండడం వలన దూరప్రాంతాలకు చదువుల కోసం పంపవలసిన అవసరం లేదు ఇక్కడే వారిని చదివిస్తే వారు నవోదయ మరియు గురుకుల పాఠశాలలకు ఎంపిక అయినారు ,ప్రైవేట్ స్కూల్ తో సమానంగా మునుముందు కూడా నవోదయ గురుకుల పాఠశాలలకు ఎంపిక కూడా అవుతారు అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## అడవి పందిని ఢీకొని వ్యక్తి మృతి

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )సెప్టెంబర్ 11

ఇంద్రవెల్లి మండలంలో అడవి పందిని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మండలానికి చెందిన సిరాసాత్ హనుమంతు అడవి పందిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు బుధవారం రోజున ఉదయం ముత్తునూరు గ్రామం నుంచి కొండపల్లి గ్రామానికి వెళుతుండగా మార్గం మధ్యలో అడవిపందిని ఢీకొన్నాడు దీంతో తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు



## రాంనగర్ వినాయకునికి ఘనంగా పూజలు : జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11



మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో నీ వినాయక మండపం వద్ద మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద బుధవారం మధ్యాహ్నం కాలనీ మహిళలతో వేద పండితులు కుంకుమార్చన, తదితర పూజలు చేయించారు. తమ కుటుంబాలు, రాష్ట్రం, దేశం బాగుండాలని కోరుకుంటూ కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 11:

ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలం పెద్దనాగారం గ్రామానికి చెందిన రేఖ మురళి గారి తండ్రిగారైన రేఖ సుదర్శన్ గారి మరియు కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బోడ లక్ష్మీబాయి గారి దశదిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. బాధిత కుటుంబాల ను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి నేనున్నానంటూ భరోసా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, బానోత్ నరసింహ నాయక్ బండారు ప్రభాకర్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాదు, ధర్మ సోత్ నాగేశ్వరరావు, బోడా శ్రీను, కత్తెర చలపతిరావు మెడదల మల్లేశం, బోడ ఉపేందర్ బోడా రాంజీ బోడ శంకర్ బోడ రాంబాబు, ధరావత్ విన్ని బాబు ధరావత్ మల్లు, భూక్య శ్రావణ్ కుమార్ బాదావత లక్ష్మ బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు

# గూడు కోల్పోయిన ప్రతి ఒక్క నిరుపేద వరద బాధితులకు వారి కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11



మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ అయినటువంటి మల్యాల గ్రామంలోని పలు, చొక్ల తండా, మిగ్య తండా,తండాలను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ విస్తృతంగా పర్యటించారు భారీ వర్షాల వల్ల వరద ప్రవాహానికి కొట్టుకపోయినటువంటి రైతుల పొలాలను, ఇళ్లను తెగిపోయినటువంటి చెరువు కట్టలను వాగులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే సంబంధిత అధికారుల తో ఫోన్లో మాట్లాడుతూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ యొక్క మల్యాల ఉమ్మడి గ్రామపంచాయతీలో తండాలలో అధికంగా వర్షాల వల్ల వర్ద ప్రవాహానికి భారీగా ఇల్లు కూలిపోయి నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని తక్షణమే వారిని ఆదుకోవాలని అన్నారు, ఈ భారీ వర్షాల వల్ల ఇల్లు కూలిపోయినటువంటి ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లులను తర్వాత గతిలోనే మంజూరు చేపించి వారికి ఐదు లక్షలతో కట్టిస్తామని భరోసానిచ్చారు అదేవిధంగా గ్రామ సెక్రటరీలతో మాట్లాడుతూ ఈ యొక్క గ్రామంలో భారీగా నష్టపోయినటువంటి పొలానికి ఎకరానికి 5000 చొప్పున ఇస్తామన్నారు అదే విధంగా ఆస్తి నష్టం జరిగిన వారికి ఇందిరమ్మ ఇల్లులను మంజూరు చేస్తామన్నారు, గొర్లు గాని చనిపోతే 5000 రూపాయలను అలాగే బర్లు ఆవులు చనిపోతే, 50వేల రూపాయలను, ఇసుక దిబ్బలతో పూర్తిగా నష్టపోయిన రైతుకు అధిక మొత్తంలో ఆదుకుంటామన్నారు ఎవ్వరు అధైర్యపడవద్దని అందరికీ అండగా ఉంటానని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లిస్తామన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు వివిధ తండాల గ్రామ పార్టీ నాయకులు యూత్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పార్టీ శ్రేయోభిలాషులు బాధితులు పాల్గొన్నారు...

# భక్త మార్కండేయుడు మన కుల దైవం.. గుడి మన అందరిదీ... గుడిని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ

### పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మహబూబాబాద్ పట్టణ పరిధిలో వివేకానంద సెంటర్లో ( ఆర్టీసీ బస్ స్టాండ్ )వున్న మన భక్త మార్కండేయ శివాలయానికి సంబంధించిన నూతన పాలక మండలి ఎన్నిక చేసుకోవడం .గుడి పాలకవర్గం కాలపరిమితి పూర్తి అయినా సందర్భంగా వారే కమిటీ రద్దు అయినట్లుగా గుడి ఆవరణలో గుడి కమిటీ వాళ్లు బ్యానర్ పెట్టడం జరిగింది .. మార్కండేయ మందిరంకు ట్రస్ట్ ఏర్పాటు నూతన కమిటీ చేయవలసిందిగా కోరుకుంటున్నాము ..నూతన పాలకవర్గ అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరుగుతుంది... ఒకవేళ పోటీ పెరుగుతే అప్పుడే ఎంతమంది పోటీలో ఉన్నా ప్రజాస్వామ్య యుతంగా ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడుతుంది.15-09-2024 ఆదివారం ఉదయం 10-30 గంటలకు ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్నటువంటి మార్కండేయ పాలకమండలి ఎన్నికల్లో ప్రతి పద్మశాలి బిడ్డ పాల్గొనే హక్కు ఉంది దీన్ని ఎవరు హరించలేరు...కావున మీరు టైం కు హాజరుకావాలని అదేవిధంగా మీ జీవిత భాగస్వామి మా ఆడబిడ్డను తప్పనిసరి తీసుకురాగలరు.... ఒంటరిగా ఎవరు రాకూడదు....ఎందుకంటే వారే మనకంటే ఎక్కువ ఆ శివయ్య పరమ భక్తులు.....అందుకే మీ పవిత్రమైన జంటతో హాజరయి ఎన్నిక నిర్వహణ విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం



## లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 11:

మండల పరిధిలోని భాషితనగర్ గ్రామపంచాయతీకి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందగా దహన సంస్కారాల కొరకు కామేపల్లి మండల పంచాయతీ అధికారి పి. ప్రభాకర్ రెడ్డి ద్వారా వారి కుటుంబానికి పదివేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎల్ సురేష్. పంచాయతీ వర్కర్లు ఏం మల్లికార్జునరావు. రామకృష్ణ. వీరన్న. రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న రాంపూర్ యువకుడు

### - గణేష్ నిమజ్జనం అనంతరం పోస్టింగ్




జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 11: హుజూ రాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఎస్సైగా బుధవారం హైదరాబాదులోని తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో ట్రైనింగ్ పూర్తి చేశాడు. ట్రైనింగ్ పూర్తి కావడంతో లక్ష్మణ్ కి అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. వినాయక చవితి బందోబస్తు తర్వాత పోస్టింగ్ ఇస్తారని ఆయన అన్నారు. గతంలో కరీంనగర్, సిరిసిల్లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ కష్టపడి చదివి ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నందున తల్లి అరుణ, బావ బూదారపు కుమారస్వామితో పాటు సోదరుడు రాము ఇతర ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సైగా పదవి చేపట్టడంతో పట్టణంలోని పలువురు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.



## వీరభద్రియ కుల సంఘ అధ్యక్షుడి ఎన్నిక

జన సముద్రం దినపత్రిక, సెప్టెంబర్ 11, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని తంగళ్ళపల్లి లో వీరబద్రియ (వీరముష్టి) కుల సంఘ అధ్యక్షుడి ఎన్నికను మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోపాల్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ అధ్యక్షుడిగా మల్యాల రమేష్,ఉపాధ్యక్షులుగా బాణాల రవి,ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా బాణాల తిరుపతి, సహాయ కార్యదర్శిగా మల్యాల రమణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



## యాదాద్రి శ్రీవారికి సహస్రనామార్చన

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి సన్నిధిలో బుధవారం రోజున సుప్రభాత సేవ నిజాభిషేకం అనంతరం సహస్రనామార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి,అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చక బృందం,వేద పండితులు వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సుమారు గంటల పాటు అర్చన పర్వాలు కొనసాగాయి .ఇందులో భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.



## యాదాద్రి జిల్లా టిజిఓఎస్ అధ్యక్షులుగా జగన్మోహన్ గౌడ్ నియామకం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధికారుల 2024 - 27 సంవత్సర ఎన్నికలు బుధవారం రోజున భువనగిరిలో నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న జగన్మోహన్ గౌడ్ అధ్యక్షులుగా,భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉద్యోగులు వారికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ముందుంటామన్నారు.



## పెంబి మండలంలో ఇళ్లకు చేరాలంటే వాగులు దాటాల్సిందే

ఖానాపూర్ నియోజకవర్గ (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 11

ఖానాపూర్ నియోజకవర్గం లోనీ పెంబి మండలంలో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు ఇళ్లకు చేరాలంటే ప్రమాదకరమైన వాగులను దాటాల్సి వస్తుంది గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెంబి మండలంలోని దొంతి పసుపుల తదితర వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి గిరిజన గ్రామస్తులు గ్రామస్తులు పెంబి ఖానాపూర్ వంటి పట్టణాలకు రావాలంటే ఈ వాగులను దాటాల్సి వస్తుందని గ్రామ ప్రజలు వాపోయారు వాగులపై వంతెనలు మంజూరైన ఇంకా వంతెన పనులు ప్రారంభించకపోవడం విచారకరమని వారు వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాగులపైన మంజూరైన వంతెనలను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు



## బునాదిగాని కాల్వ పూర్తి చేయకుంటే, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తాం

### -ఎండి జాహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-పాలకులు నిధులు కేటాంచి,బునాదిగాని కాల్వ వెంటనే పూర్తి చెయ్యాలని,లేని పక్షంలో,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు.బుధవారం రోజున రాయపాడు,మగ్దుంపల్లి,రాయపాడు తండా బీబీనగర్ ఈ ప్రాంతంలో మూసి ప్రక్షాళన చేయాలని బైక్ ర్యాలీ బుధవారం రోజున పోచంపల్లి చౌరస్తా సెంటర్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి జాహంగీర్ పాల్గొని మాట్లాడారు బునాది గాని కాల్వ పూర్తి చెయ్యాలని,సిపిఎం ఆధ్వర్యంలో గత పోరాట ఫలితంగా ఇచ్చినటువంటి హామీని పాలక ప్రభుత్వాలు గత పద్దేనిమిదెండ్లుగా బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని, హామీలు ఇచ్చి,గెలచిన ఎమ్మెల్యే లు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రరెడ్డి మాట్లాడుతూ.సమస్యలు పరిష్కారం కాదని,నిధులు కేటాయించి,స్థానిక ఎమ్మెల్యే ఎప్పటికి పూర్తి చేస్తారో,చెప్పాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయక పోతే,ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకత్వం మండల కమిటీ సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు మండల కమిటీ సభ్యులు ఎరుకల బిక్షపతి బండారు శ్రావణం జంగయ్య నాయకులు బండారు శ్రీరాములు సతీష్ శివగల పాండు చెంచల సురేందర్ మంద కిరణ్ కుమార్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి సమక్షంలో 27,000 ముక్కు తీర్చుకున్న గూటం కిరణ్ కుమార్

లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గ%శీ% జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 11

లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నే పాడు గ్రామంలో బెస్తపల్లి హరిజనవాడలో పోయిన సంవత్సరం వరసిద్ధి వినాయక స్వామివారి ఉత్సవంలో వేలంపాట లడ్డును కైవసం చేసుకొని స్వామివారి ముక్కును ఈ సంవత్సరం స్వామివారి సమక్షంలో గ్రామస్తులు సమక్షంలో అక్షరాల వేలం 27,000 రూపాయలను గూటం కిరణ్ కుమార్ ముక్కును తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసు, పెద్ద పేరయ్య, హరి, రతి, రమేష్,ఆంజనేయులు, బాబు, వినాయకుడు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి కి 25లక్షలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే జీవి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 11, పల్నాడు జిల్లా, వినుకొండ.సియం సహాయ నిధి కి వినుకొండ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే జీవి ఆంజినేయులు 25 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి కి త్వరలోనే చంద్రబాబు నాయుడిని కలిసి ఈ సహాయాన్ని అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నడుస్తున్న ఓ కంపెనీ తరుపున ఈ సహాయం అందిస్తున్నట్లు తెలుస్తోంది.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను అడ్డుకొని తీరుతాం

**గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను విజయవంతంగా అడ్డుకుంది**

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకికరణ హామీలను విస్మరిస్తున్నా చంద్రబాబు నాయుడు పవన్కళ్యాణ్**




జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్11 రాష్ట్రానికి తలమానికంలా ఉంటూ వస్తోన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది.ఇప్పటికే ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా కూడా చర్చనీయాంశమైన ప్రస్తుత పరిస్థితుల్లో- కేంద్రం మరో అడుగు ముందుకు వేసింది. ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేసింది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని వందశాతం మేర ప్రైవేటీకరించి తీరుతామంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. దాన్ని విక్రయించే దిశగా అడుగులు వేసింది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఇదివరకు రాజకీయ పార్టీలు నిర్వహించిన ప్రదర్శనలను గానీ, ఆందోళనలను గానీ కేంద్ర ప్రభుత్వం బేఖాతర్ చేసింది. కేబినెట్ కమిటీ నివేదిక ఇచ్చిన అనంతరం- మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీలో సబ్సిడయిరీస్ లేదా జాయింట్ వెంచర్స్ ఉంటే వాటిని కూడా వెనక్కి తీసుకుంటామని స్పష్టం చేసింది. 2003లో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ బిడ్స్‌ను సైతం ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. ప్రైవేటీకరణ చర్యలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయవంతంగా అడ్డుకుంది. ఫలితంగా ప్రైవేటీకరణ ముందుకు సాగలేదు.ఇప్పుడు ఏపీలో ప్రభుత్వం మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలోఇక ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేసింది. దూకుడు పెంచింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వబోమంటూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను ఆందోళనకారులు గుర్తు చేశారు. ఇప్పుడు తాజాగా జరుగుతున్న ప్రైవేటీకరణ చర్యలపై సమాధానం చెప్పాలంటూ పట్టుబట్టారు. మోదీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు.వారి ఆందోళన నేపథ్యంలో విశాఖపట్నంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. సీఐటీయు, ఇతర కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు భారీ రోడ్లపై బైఠాయించడం వల్ల ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వారిని నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కొన్ని గంటల పాటు రాస్తారోకో కొనసాగింది.

# మాచర్ల విద్యార్థి మిరియాల జాషువా కి మంగళగిరి ఎయిమ్స్ లో డాక్టర్ సీటు

### నెరవేరిన విద్యార్థి ఆశయం.



జన సముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 11.మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీకి చెందిన ఆ విద్యార్థి ఆశయం డాక్టర్ కావాలని, అదీ ఆలిండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కాలేజీలో డాక్టర్ చదవాలనే కోరిక నెరవేరింది.తండ్రి శిక్షణ,తల్లి దీవెన,అన్న సహకారం వెరసి తాను కోరుకున్న మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో డాక్టర్ చదివేందుకు దోహదం చేశాయి.విశేషమైన విద్యావిషయక సాధనలో ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల మాజీ ప్రిన్సిపల్, ఏంబీయస్ కోటేశ్వరరావు కుమారుడు మిరియాల జాషువా, మంగళగిరి ఎయిమ్స్ ఎంబీబీఎస్ ప్రోగ్రామ్‌లో ప్రతిష్టాత్మకమైన సీటు పొందారు. 21,769 ఆల్ ఇండియా ర్యాంక్ సంపాదించి,నీట్ లో 720మార్కులకు656 మార్కులు సాధించడం ద్వారా జాషువా యొక్క కృషి ఫలించింది .జాషువా విద్యా నైపుణ్యం అతని పాఠశాల విద్య ప్రారంభంలోనే మొదలయ్యింది. మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివి పదవి తరగతిలో 600 మార్కులకు 599 మార్కులు సాధించి 10వ తరగతిని పూర్తి చేశాడు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో 1000 మార్కులకు, 975 మార్కులు సాధించి తన విద్యా నైపుణ్యాన్ని మరింత నిరూపించుకున్నాడు.మంగళగిరి ఎయిమ్స్ కఠినమైన ఎంపిక ప్రక్రియకు ప్రసిద్ధి చెందింది.అయినా జాషువా సాధించిన విజయం అతని పట్టుదలకు, డాక్టర్ కావాలనే అతని కల పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.అతని కుటుంబం, ముఖ్యంగా జాషువా తండ్రి ఎంబిఎస్ కోటేశ్వరరావు జాషువా విజయాల పట్ల ఎనలేని గర్వం వ్యక్తం చేశారు."నేను డాక్టర్‌గా సమాజానికి దోహదపడాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నాను. మంగళగిరి ఎయిమ్స్ లో ప్రవేశం పొందడం ఒక కల అని అది ఇప్పుడు నెరవేరిందని జాషువా సంతోషం వ్యక్తం



చేశారు.జాషువా ఇప్పుడు భారతదేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థలో తన వైద్య విద్య ప్రయాణాన్ని ప్రారంభించాడు.జాషువా యొక్క విజయం చాలా మంది ఔత్సాహిక విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుంది. సంకల్పదృష్టి,చాలా సవాలుగా ఉన్న లక్ష్యాలను కూడా సాధించవచ్చని నిరూపించింది. అవసరమైన వారికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో శస్త్రచికిత్సలో నైపుణ్యం సాధించాలని కాంక్షతోజాషువా ఇప్పుడు మంగళగిరి ఎయిమ్స్ లో తన వైద్య వృత్తిని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాడు.అక్కడ అతను భవిష్యతు ్తలో ఆరోగ్య సంరక్షణ నాయకుడిగా మారడానికి శిక్షణ ప్రారంభించాడు. తండ్రి మిరియాల బాలసుందర కోటేశ్వరరావు అడుగుజాడల్లో నడిచి మంచి క్రమశిక్షణ, నడవడికలో విద్యాభ్యాసం చేసి ఈనాడు తన చిరకాల కోరిక అయిన మంగళగిరి ఎయిమ్స్ లో డాక్టర్ సీటు సాధించడంతో జాషువా ప్రముఖుల అభినందనలు పొందుతున్నాడు. జాషువా తండ్రి ఎంబి ఎస్ కోటేశ్వరరావు దగ్గర విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు నేడు పలు విదేశా ల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారు.

## రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా గుంతకల్ జోనల్ రైల్వే మాజీ డిఆర్ యు సి సి మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి భారీ కేక్ కటింగ్ నూతన వస్త్ర దానం, గొప్ప అన్నదానం

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 11.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో 11-9-2024 తేదీన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె మండలం వైయస్సార్సీపి యువ సీనియర్ నాయకులు మరియు గుంతకల్ రైల్వే జోనల్ మాజీ డిఆర్ యుసిసి మెంబర్ తల్లం భరత్ కుమార్ రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు భారీ కేక్ కటింగ్ చేసి వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు, దారిన వెళ్లే బాటసారులకు వివిధ రకాల వంటలతో గొప్ప అన్నదానం మరియు నూతన వస్త్ర దానం చేసి వారి గొప్ప దయాదాతృత్వ హృదయమును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మండల కన్వీనర్ వత్తలూరి సాయి కిషోర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వెంకటసుబ్బయ్య, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి నాగరాజు, గోపాల్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి, గల్లా శ్రీను,శివారెడ్డి, దీపక్ రెడ్డి, పాణ్యం జయరామయ్య, మండల బిసి నాయకులు పగిడి గిరిబాబు నాయుడు, పసుపులేటి సుబ్బరాయుడు, అప్ప గుంటపల్లి కుంచం శ్రీనివాసులు , శేఖర్




కార్యకర్తలు వైసిపి నాయకులు,రాజకీయాలకు అతీతంగా ఆశ్రమ చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం ఆశ్రమ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ మిథున్ రెడ్డికి మరియు నాయకులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

## మాచర్ల డివిజన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి: జే. హరిబాబు.

జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 11.

మాచర్ల నియోజకవర్గం మాచర్ల డివిజన్ పరిధిలో కొంతమంది అనుమానితులు, విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు వెళ్లి, విద్యుత్ సర్వీసు నంబరు యొక్క నేమ్ ప్లేట్స్ ను బిగించి, విద్యుత్తు వినియోగదారుల నుండి డబ్బులు వసూళ్లకు డిమాండ్ చేస్తున్నారు అని, విద్యుత్ శాఖ దృష్టికి వచ్చిన కారణంగా, అటువంటి వారికి విద్యుత్ శాఖ వారు ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదు. కనుక విద్యుత్ వినియోగదారులు ఈ యొక్క విషయాన్ని గ్రహించి, అక్రమ వసూళ్లు ఎవరైనా చేసినట్లయితే వారి మీద పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయవలెనని, మాచర్ల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే.హరిబాబు తెలియజేసారు.



## 74వ వార్డు పెద కోరాడ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,సెప్టెంబర్11

74 వ వార్డు పెద్ద కోరాడ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ జరిగినది దీనికి ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొన్నారు ముందుగా గణేష్ విగ్రహం నికి దర్శించుకుని అన్న సమరాధన ప్రారంభించడం జరిగినది తనంతరం మాట్లాడుతూ ఈ గణపతి దేవుడు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణేష్ దేవుడు దీవెనలు ప్రజలందరి పైన కూడా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో పులి అప్పల రెడ్డి. వెంపాడ ప్రసాద్ రెడ్డి. అప్పలరాజు. ప్రభాకర్ రెడ్డి. కన్నారావు. సంతోష్ రెడ్డి. మహిళలు. యువకులు. గ్రామ పెద్దలు. గణేష్ యూత్ కమిటీ. పాల్గొన్నారు




## వరద బాధితులకు అండగా నిలిచిన చింతమనేని చారిటబుల్ ట్రస్ట్

### -వరద బాధితుల సహాయార్థం రూ.4లక్షల రూపాయల విరాళాన్ని సిఎం చంద్రబాబుకు అందచేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

చిన్న సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 11

పెదవేగి, సెప్టెంబర్11: ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే వారికి అండగా నిలబడటం చింతమనేని నైజం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరోసారి నిరూపించారు. ఇటీవల జరిగిన వరదల వల్ల ముంపుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ తరఫున నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని సీఎం సహాయ నిధికి అందించారు. ఏలూరులో వరద పరిస్థితి పై సమీక్షించడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 4 లక్షల రూపాయల చెక్కును చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు. అదేవిధంగా ఇటీవల దెందులూరు మండలం కోవ్వలి గ్రామానికి చెందిన గ్రామ మహిళల బృందం రాజధాని అమరావతి నిర్మాణం కోసం గ్రామంలో సేకరించిన సుమారు 5 లక్షల రూపాయల విరాళాల కలిగి ఉన్న డబ్బాను సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆశయాల సాధన కోసం దెందులూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం12 సెప్టెంబర్,2024

# వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 11 యువతకు ఆదర్శం ఎం పి మిథున్ రెడ్డి అని రాష్ట్ర వైఎస్ఆర్ సిపి అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారంరాయచోటి పట్టణము లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎంపీ మిథున్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంపి మిథున్ రెడ్డి అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. మిథున్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ



అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, సుగవాసి శ్యామ్,షబ్బీర్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్,గువల బుజ్జిబాబు, తదితరులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు నిత్య అవసర సరుకులు పంపిణీ

## మానవత్వం చాటుకున్న గ్రామ ప్రజలు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11( పామిడి రూరల్ ) అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం, గుమ్మనూరు జయరాం శాసన సభ్యులు, గుమ్మనూరు జయరాం తనయుడు, ఆదేశాల మేరకు పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలు కారణంగా అతలా కుతలం అయిన విజయవాడ వరద బాధితులకు 8 టన్నుల బియ్యం తమ వంతుగా సాయం అందించాలని బాధితులకు బియ్యం మరియు కందిపప్పు మరియు పప్పు దినుసులు వంటి నిత్యావసర సరుకులను పామిడి మండలం నీలూరు మరియు వంక రాజు కాలవ గ్రామ ప్రజలు మరియు టిడిపి మరియు కూటమి ప్రజలు నుంచి సేకరించారు. కూటమి నాయకుడు ఆర్. ఆర్.రమేష్ సమక్షంలో వాహనం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం నుంచి అన్ని కాలానిలా ప్రజలు సహాయం తో నిత్యావసర వస్తువులను సేకరించి స్వచ్ఛందంగా తమకు తోచిన విదంగా సహాయం చేస్తున్న గ్రామ ప్రజలు, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు సాయన్ని అందించారు.

# సిపిఎం పార్టీ కార్యాలయంలో మహాసభ సమావేశం

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11( పామిడి ) అనంతపురం జిల్లా పామిడి మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గజరాంపల్లి శాఖ ఆధ్వర్యంలో గ్రామ రెండవ మహాసభ జరిగింది. సి పి యమ్ నాయకుడు ముత్యాలు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అనిమిరెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించారు. గజరాంపల్లి శాఖ కార్యదర్శిగా బి.మాబు ను నియమించారు. అక్టోబర్ 6 వ తేదీన మండల మహాసభ ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గజరాం పల్లి గ్రామ శాఖ సభ్యులు మరియు సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్,




బాబా ఫక్రుద్దీన్, వెంకటేష్, జయరామ్ మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# 31,000రూ.లు పలికిన వినాయకుని లడ్డు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 11, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

వినాయక చవితి పండుగ సందర్భంగా యర్రబాలెం గ్రామంలోని రాముల వారి దేవస్థానం వద్ద టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా వినాయకుని లడ్డు వేలం వేయగా యర్రబాలెం గ్రామానికే చెందిన మొగిలి నాసరయ్య 31,000రూ.లకి వేలం పాట లో లడ్డు ని కైవసం చేసుకున్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాట లో వినాయకుని లడ్డు ని కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ వేలం పాట కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 51,000రూ.లు పలికిన వినాయకుని లడ్డు






జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 11, పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం.

వినాయక చవితి పండుగ సందర్భంగా గండి గణముల గ్రామంలోని కంటి ముతా అండ్ ముకుంద నాయక్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా ఎన్నడు లేని విధంగా గండిగనుల గ్రామంలో లడ్డు పాట51,000 కి చేరడం జరిగింది కావున దేవుడిని మనం అందరం గండిగనుమల గ్రామం బాగా డెవలప్ అవ్వాలని అభివృద్ధిలో చెందాలని దేవుడు ఆశీస్సులు ఊరు మొత్తానికిఉండాలనికంటిముతానుంచిదేవునికోరుకుంటున్నాము అలానే మూడవ తుముకుంద నాయకుడా దేవుని యొక్క ఆశీస్సులతో ఉండాలని కోరుకుంటున్నాము

# ఆర్టీసీ బస్టాండ్ లో మురుగు ఏరులై పారుతున్న భరించలేనంత దుర్గంధం వెదజల్లుతున్న



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 11 జన సముద్రం న్యూస్.

ఆర్టీసీ బస్టాండ్ లో మురుగు ఏరులై పారుతున్న, భరించలేనంత దుర్గంధం వెదజల్లుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత లోపించడం పట్ల పందులు విచ్చలవిడిగా బస్టాండ్ లో తిరుగుతూ ప్రయాణికులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పరిశుభ్రతకు చర్యలు తీర్చుకోవలసిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో బస్టాండ్ ఆవరణలో దుర్గంధం వెదజల్లుతుంది. సరైన మూత్రశాలలు లేక ప్రయాణికులు సైతం బస్టాండ్ ఆవరణలో మూత్రవిసర్జన చేస్తూ అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత పాటించి, ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని కలిగించాలని టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి తలారి శేఖర్ అన్నారు . పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# బడేటి అంటే భరోసా అని రుజువు చేసిన ఏలూరు ఎమ్మెల్యే...

- శనివారపు పేట కాజ్వే స్థానంలో వంతెన నిర్మాణానికి సీఎం ఆమోదముద్ర...
- వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్‌కు ఆదేశాలు..

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 11

ఏళ్ళనాటిసమస్యకు కేవలం వందరోజుల పాలనలోనే శాశ్వత పరిష్కారం లభించేలా కృషిచేసి బడేటి అంటే భరోసా అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి రుజువు చేసుకున్నారు. ఏలూరులోని శనివారపుపేట కాజ్ వే స్థానంలో శాశ్వత వంతెన నిర్మాణానికి, అప్రోచ్ రోడ్ నిర్మాణ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళడమేకాకుండావెనువెంటనే ఆమోదముద్ర వేయించుకుని పనుల శ్రీకారానికి కూడా ఆదేశాలు పొందారు. ఏలూరులో బుధవారం నిర్వహించిన బాధిత రైతులతో సమావేశంలో శనివారపు పేట వంతెన నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నానని, అంతేకాకుండా పనులు వెనువెంటనే ప్రారంభించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అరచేతిలో వైకుంఠాన్ని చూపి హామీల వర్షం




కురిపించి, గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను గాలికొదిలేసే పాలకుల్ను ఇప్పటివరకూ చూసిన ఏలూరు నగరవాసులకు ఇప్పుడు అసలైన ప్రజా నాయకుడ్ని పాలకునిగా ఎన్నుకుంటే ఏం జరుగుతుందో కేవలం వంద రోజుల్లోనే కళ్ళముందు సాక్షాత్కారమైంది. తాను మాటలు చెప్పే వాడ్ని కాదని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చే దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చేతల్లో చేసి చూపించారు. ఏలూరు పరిధిలో తమ్మిలేరు, కొల్లేరు వలన తలెత్తిన ఇబ్బందులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఏలూరులో పర్యటించారు. తమ్మిలేరు బ్రిడ్జి పై నుంచి వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం ఏలూరు సర్ సీఆర్ఆర్ కళాశాల ఆడిటోరియంలో బాధిత రైతులు, వరద బాధితులతో సీఎం చంద్రబాబు ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగానే చంద్రబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలోని శనివారపు పేట కాజ్వే భారీవర్షాలు, వరదలు వచ్చినప్పుడల్లా ముంపునకు గురవుతోందని ఎమ్మెల్యే బడేటి చంటి తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ కాజ్ వే స్థానంలో శాశ్వత వంతెన నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారన్నారు. ఈ మొత్తాన్ని వెంటనే శాంక్షన్ చేస్తున్నానని, వంతెన నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలని కలెక్టర్‌కు ఆదేశాలిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. దీనిపై ఏలూరు నగరవాసులు, వివిధ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఎంతోమంది పాలకులు వచ్చినా శనివారపు పేట కాజ్‌వేకు మోక్షం లభించలేదని, తొలిసారిగా ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బడేటి చంటి తనపట్ల ప్రజలు చూపిన అభిమానానికి బహుమతిగా వంతెన నిర్మాణానికి ఆమోదం లభించేలా కృషిచేయడం పట్ల వారంతా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోదావరి వరదలపై అధికారులతో సమీక్ష జరిపిన మంత్రి తుమ్మల

భద్రాచలం సెప్టెంబర్ 11 జనసముద్రం స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

కొండ కోనల్లో ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాలు మరియు రైతులకు గోదావరి వరదలు 55 అడుగులు వచ్చిన గిరిజన కుటుంబాలకు పశువులకు ఏ ప్రాణికి హాని కలగకుండా జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులంతా సమన్వయంతో సమన్వయంతో పనిచేసి ముందు జాగ్రత్తలుతీసుకోవడంవలనపరిస్థితులుఅనుకూలంగా ఉన్నాయనీ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గోదావరి వరదలలో చేపట్టిన ఏర్పాట్ల గురించి శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు వలన ముంపు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగలేదని



అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక శ్రద్ధతో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని 40 కోట్లతో కొత్త కరకట్ట నిర్మాణం చేపట్టడంతో భద్రాచలంపట్టణంలో కానీ చుట్టుపక్కల గ్రామాలలో కానీ వరద ముంపు జరగకుండా చేశామని, వచ్చే సంవత్సరానికి పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేసి భవిష్యత్తులో గోదావరి వరదలు ముంపు అనే సమస్య రాకుండా చూస్తామని అన్నారు. గిరిజన గ్రామాలలోని ఆదివాసి గిరిజనుల కొరకు ముఖ్యంగావిద్యా వైద్యం వ్యవసాయంపై అధికారులు ముఖ్యంగా దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబాలకు విద్యా మరియు మౌలిక వసతులు కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఈ నెలలో అనుకోకుండా వచ్చిన వర్షం వలన గిరిజనుల పంట పొలాలు చాలా వరకు నీట మునిగాయని మణుగూరు ఖమ్మం మండలాలలో ఎక్కువ శాతం ఆస్తి నష్టం ఇండ్లు మునిగిపోవడం జరిగిందని, అధికారుల చేత పూర్తిస్థాయిలో సర్వే చేయించి నీట మునిగిన పంట పొలాలకు ఎకరానికి 10000 చొప్పున తక్షణ సాయం అందించడం జరిగిందని అలాగే రెండు వేల ఇండ్లు వరద ముంపునకు గురికావడంతో ప్రతి ఇంటికి 16,500 చొప్పున సహాయంఅందించడం జరిగిందని ఆయన అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన గిరిజన రైతులు వ్యవసాయం పోడు వ్యవసాయం చేసుకునేవారికి అధికారులంతా సమన్వయంతో పనిచేసి వారు అభివృద్ధి దిశగా వెళ్లడానికి కృషి చేయాలని, పిల్లలకు విద్య వైద్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండాప్రజలుఅధికారులకు ప్రజాప్రతినిధులకు సహకరించి ఆస్తులు కాపాడుకొని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు.

# విద్యార్థి రాణించాలంటే.. ప్రాథమిక, పూర్వప్రాథమిక విద్య పటిష్టంగా చేయాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:

విద్యార్థి రాణించాలంటే ప్రాథమిక, పూర్వప్రాథమిక విద్య పటిష్టంగా చేయాలి , చిట్టి మెదళ్లకు విద్య భారం కాకుండా ఆట పాటలతో బోధన ఉల్లాసంగా ఉండాలని అప్పుడే పాఠశాల స్థాయిలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం కలెక్టర్ తుక్కుగూడ పురపాలక కేంద్రంలోని అంగన్వాడీ-1, 3 కేంద్రాలను సందర్శించారు. ప్రీస్కూల్ పిల్లలతో పాటలు పాడించారు. 4o పిల్లలు ఎంత మంది ఉన్నారనివారిఐడీ కార్డ్సును చూశారు. లబ్దిదారులకు అందించే భోజనాలను తనిఖీ చేశారు. తీవ్ర పోషణలోపం, అతి తక్కువ తీవ్ర లోపపోషణ, బరువుతక్కువఉన్నపిల్లలపైనశ్రద్ధ చూపించాలన్నారు. అవసరమైతే పోషక పునరావాస కేంద్రానికి పిల్లలను పంపించాలన్నారు. చిన్నారులకు చదువుపై ఆసక్తి కలిగేలా వినూత్న అంశాలు, నూతన పాఠ్యాంశాలతో ఈ ఏడాది ప్రియదర్శిని అనే కొత్త పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన ప్రీస్కూల్ కార్యక్రమాలు నేర్పించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. నమోదైన గర్భిణీ, బాలింతలను వారికి ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒకపూట సంపూర్ణ భోజనం, గుడ్లు, పాలు సరైన పద్దతిలో అందిస్తున్నావంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన ఫ్రీ స్కూల్ కరికులం ఏవిధంగా అమలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీకేంద్రాలలోపెయింటింగ్స్, మూత్రశాలలు, తాగునీటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజారమణను ఆదేశించారు. కార్యక్రమంలో





సీడీపీవో శాంతిశ్రీ, మహేశ్వరం తహసీల్దార్ సైదులు,తుక్కుగూడకమిషనర్‌వెంకట్రామ్,అధికారులుతదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి రాణించాలంటే.. ప్రాథమిక, పూర్వప్రాథమిక విద్య పటిష్టంగా చేయాలి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక


జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:

విద్యార్థి రాణించాలంటే ప్రాథమిక, పూర్వప్రాథమిక విద్య పటిష్టంగా చేయాలి , చిట్టి మెదళ్లకు విద్య భారం కాకుండా ఆట పాటలతో బోధన ఉల్లాసంగా ఉండాలని అప్పుడే పాఠశాల స్థాయిలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం కలెక్టర్ తుక్కుగూడ పురపాలక కేంద్రంలోని అంగన్వాడీ-1, 3 కేంద్రాలను సందర్శించారు. ప్రీస్కూల్ పిల్లలతో పాటలు పాడించారు. 4o పిల్లలు ఎంత మంది ఉన్నారనివారిఐడీ కార్డ్సును చూశారు. లబ్దిదారులకు అందించే భోజనాలను తనిఖీ చేశారు. తీవ్ర పోషణలోపం, అతి తక్కువ తీవ్ర లోపపోషణ, బరువుతక్కువఉన్నపిల్లలపైనశ్రద్ధ చూపించాలన్నారు. అవసరమైతే పోషక పునరావాస కేంద్రానికి పిల్లలను పంపించాలన్నారు. చిన్నారులకు చదువుపై ఆసక్తి కలిగేలా వినూత్న అంశాలు, నూతన పాఠ్యాంశాలతో ఈ ఏడాది ప్రియదర్శిని అనే కొత్త పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన ప్రీస్కూల్ కార్యక్రమాలు నేర్పించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. నమోదైన గర్భిణీ, బాలింతలను వారికి ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒకపూట సంపూర్ణ భోజనం, గుడ్లు, పాలు సరైన పద్దతిలో అందిస్తున్నావంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన ఫ్రీ స్కూల్ కరికులం ఏవిధంగా అమలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీకేంద్రాలలోపెయింటింగ్స్, మూత్రశాలలు, తాగునీటి నిర్మాణాలనుత్వరగా పూర్తి చేయించాలని జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజారమణను ఆదేశించారు. కార్యక్రమంలో సీడీపీవో శాంతిశ్రీ, మహేశ్వరం తహసీల్దార్ సైదులు,తుక్కుగూడకమిషనర్‌వెంకట్రామ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం.

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలోని స్థానిక ఏడవ వార్డు హనుమాన్ వాడలో వినాయక నవరాత్రులలో జైహనుమాన్ యూత్ అసోసియేషన్ వద్ద గోరింకల మైసయ్య గొరింకల నరసింహా గోరింకల నాగేష్ గారి జ్ఞాపకార్థంగా గోరింకల వెంకటేష్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వార్డ్ కౌన్సిలర్ దిడ్డి కాడి భగత్ పాల్గున్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తో అన్ని దానలకన్నా అన్న దానం గొప్పది అని తెలిపారు ఈ కార్యక్రమం నిర్వహించిన గోరింకల వెంకటేష్ వారికి



అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో దిద్దిగాడి నర్సింగరావు గోవర్ధన చారి భీమరి నరసింహ యాట రమేష్ ,వినాయక యూత్ సభ్యుల మర్రిపల్లి వెంకటేష్ యాట మైసయ్య యాట కుమారు యాట వెంకటేష్ కుతాడి సురేష్



,కుక్కదువు శ్రీనివాస్ మర్రిపల్లికృష్ణ ,భవన్ల రవి, పిట్టల నాగరాజ్ ఎండి జానీ, చింటూ శేఖర్ గణేష్ తదితరులు పాల్గున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు సీజనల్ గురించి అవగాహన కల్పించలి...
- సిబ్బంది సమయపాలన పాటించాలి ...
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి: డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపర మైన చర్యలు తీసుకోబడతాయి



మునగాల ప్రతినిధి

(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 11

రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాధవరం సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం గారు ఆకస్మిక తనిఖీ చేశారు.. ఆయన వెంట సిసి రవితేజ ఉన్నారు సిబ్బంది సమయపాలన పాటించాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి సీజనల్ గురించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపర మైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను బాలింతలను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు

రికార్డులను పరిశీలించారు ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి కాబట్టి సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధులు రాకముందే ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని కోరారు.. ప్రస్తుతం సీజన్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా ,డయేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, ఎం ఎల్ హెచ్ పి, శిరీష,

హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత ఆశ వర్కర్లు రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఆవంచ పుర నివాసంచ. లంబోదరదర్శనం. ఆవంచ గణపతిం దృష్ట్వ అష్టైశ్వర్య ఫలం లభేత్.



జనసముద్రం సెప్టెంబర్ 11 : భక్తులుకోరినకోర్కెలనుశీఘ్రంగాఅనుగ్రహించేతొలివేలుపువరసిద్ధివినాయకుడు. భాద్రపదశుద్ధ వినాయక చవితి నుండి స్వామివారికి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో ఘనంగాఆచరించడం మన సాంప్రదాయం. సుమారు 900 సంవత్సరాల కు పూర్వం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆవంచ లో వేంచేసిన వరసిద్ధి గణేశుని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు గణపతి అనుగ్రహిస్తాడని మన పురాణాలు తెలియచేస్తున్నాయి.

సుమారు 30అడుగుల ఎత్తుతో 15 అడుగుల వెడల్పుతో దర్శనమిస్తున్న ఏకదంతునికి ఆలయ నిర్మాణం జరగకపోవడం తో భక్తులు ఆవేదన చెందుతున్నారు.

ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి గౌ. శ్రీ రేవంత్ రెడ్డి ఈ జిల్లాకే చెందిన మంత్రి శ్రీ కృష్ణారావు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్న ఈ సమయంలో వెంటనే స్పందించి యాదగిరిగుట్టలో నిర్మించినట్లుగా,ఆవంచ గణేషునికి అద్భుతమైన దేవాలయం నిర్మించాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.


## రేషన్ డీలర్స్ ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామ రేషన్ డీలర్ కీర్తిశేషులు కుకుట్ల పద్మ మరణించడం జరిగింది వారి కుటుంబానికి మేమున్నామంటూ జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలగల రాజన్న గారి ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఇందులో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న పాల్గొనడం జరిగింది మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు మన్య యాదగిరి, జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింతల మల్లేశం, ఎడ్ల ఉమా నారాయణరెడ్డి, ఉడుత రమేష్, ఆకుల శ్రీనివాస్, కిరోసిన్ హెూల్సేల్ డీలర్ గంప కృష్ణ సేటు వివిధ రేషన్ డీలర్ పాల్గొనడం జరిగింది.

## వినాయక మండపాలలో హనుమాన్ చాలీసా పారాయణ బృందం



(జనసముద్రం )మంచిర్యాల జిల్లా

ప్రతినిధి సెప్టెంబర్ 11

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని వినాయక మండపాల దగ్గర హనుమాన్ చాలీసా పారాయణ బృందం వారు ప్రతి రోజు పూజలు చేస్తూ చాలీసా పారాయణమును చేస్తున్నారు వినాయక మండపాల దగ్గర భక్తిశ్రద్ధలతో ఉదయం 6:30 నుండి 8:30 వరకు చాలీసా పారాయణం చేస్తున్నారు ప్రతి ఒక్కరు కూడా భక్తిశ్రద్ధలతో వచ్చి పారాయణమును అనుసరిస్తున్నారు బుధవారం రోజున శ్రీలంక కాలనీలో సిద్ధి వినాయక మండపంలో చాలీసా పారాయణం చేసినారు.

## చనిపోయిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చాకుంట గ్రామానికి చెందిన మండల యువజనకాంగ్రెస్అధ్యక్షులుపెద్దిరాజేందర్ తండ్రి బాలయ్య మరియు ఆర్నకొండ గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న తండ్రి మల్లయ్యతో పాటు కాట్నపల్లి, కొలిమికుంట, చొప్పదండి గ్రామాల్లోని చనిపోయిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. గుమ్లాపూర్ గ్రామానికి చెందిన బీసవేని శ్రీనివాస్ గౌడ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం, మంత్రాలయం బయలుదేరిన ఆర్యవైశ్యులు



వెల్దండ,సెప్టెంబర్,12(జన సముద్రం న్యూస్) వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామ ఆర్య వైశ్యులు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకునికి ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న దానం చేశారు బుధవారం బ్యాండ్ మేళాలతో భజనలు చేస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు చేసి మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అజిలాపూర్ వాసి వాస తిరుపతయ్య ఆధ్వర్యంలో నిమజ్జన నిమిత్తం ఆర్యవైశ్యులు అందరూ మంత్రాలయ పుణ్యక్షేత్రానికి బస్సులో తరలి వెళ్లారు జగతయ్య, భాస్కర్, అరుణ్, గోవర్ధన్, రవి, లక్ష్మయ్య, తో పాటు మహిళలు వెళ్లారు

## ఖమ్మంలో వరద బాధితులకు నిత్యవసరాలు అందజేసిన మానవసేవే మాధవసేవ టీం





మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 11: ఖమ్మం వరద బాధితులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ టీం, గత మూడు రోజుల నుండి మానవసేవ మాధవసేవ గ్రూప్ సభ్యుల తో పాటు మల్కాజిగిరి కుషాయిగూడ తో తమ శ్రేయోభిలాషి నుంచి సేకరించిన 15 క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులను, మంగళవారం ఉదయం మల్కాజిగిరి గౌతమ్ నగర్ చౌరస్తా నుండి ఖమ్మం కి ఆటో ద్వారా నిత్య నిత్యవసరాల సరుకులతో బయలుదేరి, ఖమ్మంలోని కర్ణ గిరి గృహకల్ప కాలనీ, జలగం నగర్ బస్తీలో వరద బాధితులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ, ఖమ్మంలో వరద బాధితులు సహాయ కోసం ఎదురు చూస్తున్నారని, మల్కాజ్గిరి తో పాటు ఇతర జిల్లాలోని ఉన్న ప్రజలు, ఎన్జీవోలు, ఖమ్మం వరద బాధితకు తోచిన సహాయాన్ని చేసి వాళ్ళని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, పోచంపల్లి మహేష్ , వెంకటరమణ, నరేష్ తో పాటు స్థానికు విలేకరులు చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ వీధిలో గణేషునికి పూజలు అన్నదాన కార్యక్రమం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో 23వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున వినాయకుని మండపం వద్ద మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం నీరజరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అంతే కాకుండా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పిల్లలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నల్గొండ జిల్లా కిషన్ మోర్చా నూతన కార్యదర్శిగా కుంభం శ్రీనివాస్ రెడ్డి.



సెప్టెంబర్ 11 (జనసముద్రంన్యూస్ చింతపల్లి ) చింతపల్లి మండలం కేంద్రానికి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డి నీ భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శులుగా నియమితులయ్యారు ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ రెడ్డి కి నియామక పత్రం అందజేసిన కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం , గజ్జె అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా - జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి(జనసముద్రం న్యూస్): గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మార్కెట్ కు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యకలాపాల గూర్చి చర్చించారు ఈ సందర్భంగా చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సభ్యులందరితో కలిసి ముందుకెళ్తూ మార్కెట్ ను ఉన్నత స్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు గత పాలకుల నిర్లక్షానికి తెరదింపి మార్కెట్ ను మరింత అభివృద్ధిచేసి చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మరియు మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## కొప్పుల హరీశ్వర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ మాజీ స్పీకర్ శ్రద్ధ కర్మ కు హాజరైన సేవాలాల్ సేన నాయకులు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 కీర్తి షెసులు కొప్పుల హరిశ్వర్ రెడ్డి గారు పరిగి మాజీ ఏం. ల్. ఎ ఉమ్మడి.ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ గారి శ్రద్ధ కర్మ కార్యక్రమానికి హాజరైన తన తనయుడు కొప్పుల మహేష్ రెడ్డి,అనిల్ రెడ్డి గారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని సేవా లాల్ సేన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి అజయ్ నాయక్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్,జిల్లా సలహా దారులు కొర్ర బాలకృష్ణ నాయక్,రాజ్కుమార్ నాయక్, లక్ష్మణ్ నాయక్ పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది ప్రజానేత బడుగు బలహీనర్గాల బందువు .

## బీసీ కమిషన్ మెంబర్ గా రాపోలు జయప్రకాష్ ఘనంగా సన్మానించిన సేవాదళ్ నాయకులు...





జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రిభువనగిరిజిల్లాశ్రీయాదగిరిలక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట దర్శనం అనంతరం బోనగిరి రహదారి బంగ్లాలోమర్యాదపూర్వకంగాప్రెస్ మీట్ నిర్వహించినారు బీసీ కమిషన్ మెంబర్ రాపోల్ జయప్రకాష్ మాట్లాడుతూ బీసీల కొరకు ఎన్నో కార్యక్రమాలు చేసినారు ఆనాటి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్నేహితులం గా ఉండే వ్యక్తి అప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ డైరెక్టర్ గా రాపోలు జయప్రకాష్ నిర్మించినారు అలాగే ఎన్నో పదవులు రాష్ట్ర పీసీసీ లో కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి లయన్ గా ఒక సైనికులు లాగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వం వచ్చేవరకు అహర్నిశలు కష్టపడ్డ నాయకుడు తను ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పనిచేస్తూ ఉన్న వారి సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు బిసి కమిషన్ మెంబర్ నియమించినందుకు కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లాలో ఘనంగా రాపోలు జయప్రకాష్ ప్రకాష్ గారికి శాలువాతో పూలమాలతో సన్మానం చేయడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్ బర్రె జాంగిర్ బెండ బాలరాజ్ చల్లగురుగుల రఘుబాబుమరియు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ పిట్టల బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గా హరిప్రసాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ అసెంబ్లీ ఇంచార్జ్ ఎండి వజిత్ టౌన్ ప్రెసిడెంట్ సేవాదళ్ డా కూర్ ప్రకాష్ మండల ప్రెసిడెంట్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతియూత్ నాయకులు ప్రదీప్ సోమ రవీందర్ రెడ్డి యాదగిరిగుట్ట సేవాదళ్ ప్రెసిడెంట్ అంకం రాజు సాల్వేర్ ఉపేందర్ రేషన్ డీలర్ అధ్యక్షులుఎలుగల రాజయ్య చిందం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రకృతిహితమే పండగల పరమార్థం పర్యావరణానికి హానికలిగించే చర్యలను ప్రతి మతం వ్యతిరేకిస్తుంద

జనసముద్రం పెబ్బేర్ టౌన్ సెప్టెంబర్ 11

మట్టి విగ్రహాలను పూజించిదం హిందుల ఐక్యత చాటుదాం. ఇక భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉంది. పండగుల వెనుకున్న లక్ష్యం కూడా ఇదే. పురాతన కాలం నుంచి భారతీయుల పండగల వెనుక పరమార్థం కూడా ఇదే. నేల నీరు, చెట్టు పుట్ట తదితర ప్రకృతి శక్తుల ఆరాధన మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. ఇక వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి విగ్రహాలు పెట్టకోవాలి మట్టి పూజించాలి, మట్టి విగ్రహాలకు పెట్టుకోవడానికి ఆలోచనలు చేయండి హిందుల ఐక్యత చాటండి మట్టి విగ్రహలు నిమజ్జనం చేస్తే ఎలాంటి కెమికల్ నీటిలోకి రావు, ప్రకృతి పరివారణానికి ఎలాంటి హానికరం జరుగదు.

అదే కలర్స్ వేసి మెరిసే విగ్రహాలు పెయింట్ చేసిన



విగ్రహాల నిమజ్జనం చేస్తే మన పర్యావరణంపై ప్రభావం చూపుతుంది, చెరువులు, సరస్సులు, నదులు మరియు చివరికి సముద్రంలో ఆమ్లత్వం మరియు భారీ లోహాల కంటెంట్ విషపూరితం అవుతుంది, సముద్రపు జీవులు ఆంతరించిపోతాయి.మట్టి గణపతి విగ్రహాలను పూజితం హిందూ సప్రదాయాలను కాపాడుదాంజై గణపతి బొప్ప హిందూ చక్ర సేవ సమితి పుల్గర్'చర్ల

## ఓట్లప్పుడు ఉన్న శ్రద్ధ గెలిచాక లేకపాయ

- రోడ్డు పరిస్థితి బాగాలేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు.
- పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న స్పెషలాఫీసర్ల పరిపాలన.

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఎస్టి కాలనీ గంగ గుడి బజార్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది పార్టీలు మారుతున్న ప్రజల పరిస్థితి అర్థం చేసుకునే నాధుడే లేడు ఓట్ల అప్పుడు మాత్రం మీకు అది చేసి పెడతాను ఇది చేసి పెడతామని వాగ్దానాలు ఇస్తారు అధికారులకు వచ్చినాక పట్టించుకునే నాధుడు లేకపాయ కరెంటు పోయిందంటే రాత్రి సమయంలో నరకయాతన పడాల్సి వస్తుంది ఇంట్లో నుండి బయటకు వెళ్దామంటే భయంకరమైన పరిస్థితి ఈ వర్షం కారణంగా బుర్ద తయారై దోమలు కుట్టి చిన్న



పిల్లలకు జ్వరాల పాలయ్యారు ఇకనైనా మాపై దయవుంచి మా రోడ్డుకు మరమ్మత్తులు చేయించండిఅని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

## అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ భారీ ర్యాలీ




మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం సెప్టెంబర్ 11 గంగారం మండలం కేంద్రంలో గల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సం.రం సెప్టెంబర్ 11నిర్వహిస్తారు కాగా ఈ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ సిబ్బంది రేంజ్ ఆఫీసు నుండి గంగారం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అటవీ సంపదను కాపాడడం కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.అటవీ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసన్ డీఆర్ఓ లు సతీష్.కర్నానాయక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బాలు రాములు వెంకన్న బీట్ ఆఫీసర్ లు విష్ణు జ్ఞానేశ్వర్ చందు సాగర్ సత్యం బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా విరిగిన రైల్వే పోల్

యాదాద్రి భువనగిరి జిల్లా

సెప్టెంబర్.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మగ్దుంపల్లి నుండి భువనగిరి వైపు వెళ్లే అండర్ పాస్ రైల్వే ట్రాక్ వద్ద పోల్ విరిగిపోయింది.దాంతో ఆ మార్గాన వెళ్లే భారీ వాహనాలు స్కూల్ బస్సులకు ఇబ్బంది కలుగుతుంది. తక్షణమే రైల్వే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram